# 23

## ఆత్మ నివసించు గృహము ...

# గృహమును నాశనము చేయువారు

## (గలతీయులకు 5:19-21)

ఈ పాఠముతో "ఆత్మ నివసించు గృహము" అను అంశముపై మన పాఠ్య క్రమమును ముగిస్తాము. మన దృష్టి అంతయు ఓ గృహము విజయవంతమైనదిగా – సంతోషమైనదిగా, చిరకాలముండునదిగా, ముక్కలుగా విడిపోవుటకు బదులు స్థిరముగా కలిసి గృహముగా ఎట్లు ఉండగలదు అనే దానిపై కేంద్రీకరించబడింది. ఆ గృహములో ప్రతి వ్యక్తి కేవలము వ్యక్తిగత సంపూర్ణతను కనుగొనుటయే కాకుండా, దేవునితో సరియైన సంబంధమును కనుగొందురు.

గృహములోని వారు గలతీయులకు 5:22, 23లో చెప్పబడిన ఆత్మ ఫలమును, అనగా: "ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము" వంటి ఫలితాలు వచ్చునని మనము నమ్ముదుము.

ఏది ఏమైనప్పటికి, ఆత్మ ఫలమును సాధించుటకును, తద్వారా విజయవంతమైన గృహమును కలిగియుండుటకు కొన్ని అడ్డంకులున్నాయి. కొన్ని విషయాలు సంతోషమైన గృహాన్ని కలిగి ఉండుటను దూరముకానిస్తాయి, లేదా సంతోషమైన గృహాన్ని విచ్ఛిన్నము చేస్తాయి. మనము వాటిని "గృహమును నాశనము చేయువారు" అని పేర్కొంటున్నాము.

"గృహమును పాడుచేయువారు" అనేది కొన్నిసార్లు తన భార్యను మరియు కుటుంబాన్ని విడిచిపెట్టి తనతో ఉండేలా పురుషులను మరులు గొల్పు స్త్రీకి ఉపయోగించిన పదం. ఆ గృహము విచ్ఛిన్నమైనదైతే అప్పుడు ఆ స్త్రీని "గృహమును పాడుచేయునది" లేదా "కొంపలు కూల్చునది" అంటారు.

ఈ పాఠములో మనము మాట్లాడుకొనబోయే అంశాలు ఒక గృహము నాశనము చేయడానికి నేడు మనచుట్టూ ఉన్న అధిక దుర్మార్గమునకు లోబరిచే ఒత్తిడికంటే కూడ చాలా తీవ్రమైనవి. అయితే అసలు ఈ "గృహమును పాడుచేయునవి" ఏవి? పౌలు వాటికి "శరీర కార్యములు" లేదా "శరీర క్రియలు" అని పిలిచాడు. గలతీయులకు 5:19–21లో ఆయన వాటిని గూర్చి మాట్లాడాడు:

> శరీర కార్యములు స్పష్టమైయున్నవి; అవేవనగా, జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, వ్యభిచారము, ద్వేషములు, కలహములు, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు, మత్తతులు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి. వీటిని గూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను.

మనము ఈ "శరీర కార్యములను" గూర్చి ఆలోచించాలి మరియు వాస్తవానికి అవి ఎట్లు గృహమును పాడుచేయగలవో గమనించవచ్చును.

## లైంగిక పాపము

పౌలు మొదటిగా జ్ఞాపకము చేసిన పాపములలో "జారత్వము," "అపవిత్రత," "కాముకత్వము" చేర్చబడియున్నవి. ఇవన్నీ కూడ లైంగిక సంబంధమైన పాపములు. అయితే ఈ వాక్య భాగమును గృహమునకు అన్వయించుటలో *లైంగిక సంబంధమైన పాపములనేవి గృహమును పాడుచేయునని* దృఢపరచవచ్చు.

"అవినీతితో" వ్యభిచారము కూడ దాగియున్నది. భార్యభర్తలు ఒకరికొకరు నమ్మకమైన వారిగా ఉండు అవసరం అనే విషయాన్ని గూర్చి మనము ఇంతకు మునుపే ఉద్ఘాటించియున్నాము. వ్యభిచారము అనేది మరిదేనికంటే కూడ త్వరగా వివాహమును నాశనము చేయగలదని మనము చెప్పుకొనియున్నాము. జారత్వము అనే దానిలో *స్వలింగ సంపర్క* పాపము కూడ కలదు (రోమీయులకు 1:26, 27), ఇది ఏ విధముగానైతే వ్యతిరేక లింగాల మధ్య వ్యభిచారము ఓ గృహమును నాశనము చేయునో అటువలే యిది కూడ గృహమును నాశనము చేయును. వాస్తవానికి దేవుడు నిర్వచించినట్లుగా స్వలింగ సంపర్కము గృహమును ఏర్పరచదు. అదే విధముగా లైంగిక సంబంధమైన పాపములు తరచూ భూ సంబంధమైన పర్యవసానాలను కూడ కలిగియుండును. ఉదాహరణకు వ్యభిచారము వలన **ఎయిడ్స్** వంటి రోగాల బారిన పడి అనారోగ్యము చివరికి మరణము కూడ సంభవిస్తుంది. అటువంటి పర్యవసానాలు గృహమును ముక్కలు చేయగలవు. "జారత్వము" అనగా ఇద్దరు అవివాహితుల మధ్య లైంగిక సంబంధము కూడ "వ్యభిచారము" క్రిందకు వస్తుంది. అవివాహితులైన వారి మధ్య అపవిత్రత మరియు అక్రమమైనది చెడ్డ ప్రభావాలకు లేదా పర్యవసనాలు అనగా సుఖవ్యాధులు వంటి రోగాలకు దారితీయును. సిద్ధపడని తల్లిదండ్రులు లేదా అవివేక వివాహము దాదాపు ఒక గృహము ప్రారంభము కాకమునుపే వాటిని విఫలము చేయును.

*అపవిత్రత మరియు కామము.* వాక్యభాగములో సూచించబడిన ఇతర లైంగిక సంబంధమైన పాపములను "అపవిత్రత" మరియు "కామము" ("అపవిత్రత" మరియు "కామత్వము"; KJV) అనే పదాలతో సూచించబడ్డాయి. ఈ శరీర సంబంధమైన క్రియలలో (ఎ) తన వ్యతిరేక లింగాన్ని లేదా జాతిని ఆకర్షించునట్లు శోధించు ప్రవర్తనలకు చోటిచ్చుట, (బి) లైంగిక కార్యకలాపాలకు లైసెన్స్ కల్పించునట్లుగా కార్యక్రమములలో పాల్గొనుట, మరియు (సి) నేడు సమాజములో చాలా సులువుగా లభించు అశ్లీల చిత్రాలను చూడటము వలన హృదయములో కామవాంఛను కలిగియుండుట వంటి మొదలగునవి నేటి సమాజంలో లభ్యమవుతున్నాయి. యిట్టి ప్రవర్తనలు దేవునికి అయిష్టమైనవి మాత్రమే కాకుండ యింకా పాపమును చేయునట్లు చేయును లేక లైయంగిక విషయాలపై ఉన్న దృక్పథమును పాడుచేయును – యివి గృహమునకు ప్రమాధకరమైనవి.

## విశ్వాస (మత) సంబంధమైన సంఘర్షణ

రెండవ రకమైన పాపములలో విశ్వాససంబంధమైన పాపములు అనగా "విగ్రహారాధన" మరియు "మంత్రశక్తులు" గలతీలో ఉన్న క్రైస్తవులు ఎదుర్కొనుచున్న మత సంబంధమైన సమస్యలు. మన సమాజములో నేడు మనము అనేక సంగతులను లేదా సమస్యలను ఎదుర్కొంటుంటాము, అయితే *మతం లేదా విశ్వాస సంబంధమైన సంఘర్షణలు గృహమును*

*ముక్కలు చేయును లేదా నాశనము చేయును* అని సూచిస్తూ ఈ ఆలోచనను కూడ గృహానికి అన్వయించవచ్చు.

నూతన నిబంధన కాలములో కొన్ని సార్లు క్రైస్తవులు క్రైస్తవేతరులను పెండ్లి చేసుకొనుట వలన కొన్ని సమస్యలు ఉన్నప్పటికిని గలతీ సంఘములో సమస్య కేవలం గృహములో విశ్వాస (మత) సంబంధమైన వివాదాలు కలిగియుండుటవలన మాత్రమే కాదు. కాని పౌలు ఇక్కడ వారి ప్రవర్తనకు వ్యతిరేకముగా హెచ్చరించిన సమస్య ఏమనగా బహుశ వారు తిరిగి విగ్రహారాధనలోనికి వేళ్ళుట లేదా "మాంత్రిక విద్యను" ఆచరించుట వంటి సమస్యలైయున్నట్లుగా కన్పిస్తున్నాయి. చాలా స్పష్టముగా చూపినట్లయితే మనము ప్రతి విధమైన అబద్ధ విశ్వాసము లేదా మతాన్ని అంగీకరించుట – చివరికి విగ్రహారాధన అనగా నేడు భౌతికమైన దేవుళ్ళను ఆరాధించుట వంటివి కూడ చేయకుండునట్లుగా హెచ్చరించబడాలి.

బహుశ గృహములో మత సంబంధమైన వివాదాల చెడ్డ ప్రభావాలను ఎత్తి చూపుటయే మనము ఈ హెచ్చరికను గృహమునకు అన్వయించుటకైన మంచి మార్గమై యుండవచ్చును. ఏ విధమైన మత సంబంధమైన వివాదాలు గృహము నాశనము చేయగలవు?

ఒక క్రైస్తవుడు క్రైస్తవేతరులను లేదా క్రైస్తవేతరురాలిని పెండ్లి చేసుకున్నప్పుడు సమస్యలు మరియు వివాదాలనేవి వచ్చుట దాదాపు అనివార్యము. ఆ జంట ఎక్కడ ఆరాధించును? భార్యభర్తలు ఇరువురు తమ తక్కిన జీవితకాలమంతయు కూడ ప్రతి వారము ఆరాధనకొరకు సంఘముగా కూడు ప్రతిసారి వేరువేరుగా విడిపోతే దాదాపు ఆ వివాహము సంతోషమును కలిగియుండుట చాలా కష్టము. ఒక క్రైస్తవుడు సంఘము లేదా ఆరాధనను విడిచి పెట్టినట్లయితే ఆ వ్యక్తి యొక్క వివాహ జీవితము ఒక గొప్ప ప్రభావాన్ని కోల్పోవును, ప్రభువు ఒక సేవకుడిని కోల్పోవును, అలాగే ఆ క్రైస్తవుడు తన ఆత్మను లేదా ఆమె యొక్క ఆత్మను పోగొట్టుకొనును. అలాగే పిల్లల విషయంలో కూడ ఒక సమస్య కలదు: వారు ఎవరి మతాన్ని లేదా విశ్వాసాన్ని అంగీకరిస్తారు? వారు ఎక్కడ ఆరాధిస్తారు? ఎవరు ఎవరితో ఎక్కడికి వెళ్ళాలనేది నిశ్చయించుటకు కొన్ని ప్రయత్నాలను పని చేసినప్పటికిని భార్య భర్తలు వారు కలిసి జీవిస్తున్న జీవిత కాలములో వారిద్దరు ఈ విశ్వాస వివాహములో ఒకటిగా లేరనేది వాస్తము. భార్యభర్తలు మత విషయంలో విభేదించినప్పుడు వివాదము సంభవించును.

అయితే దానికి పరిష్కారమేంటి? విశ్వాసియైన క్రైస్తవుని/లేదా క్రైస్తవురాలిని పెండ్లి చేసుకొనుటయే పరిష్కారము. మీరు అప్పటికే మీ విశ్వాసాన్ని ఎంచుకొనని వేరొక విశ్వాసానికి చెందిన వారిని పెండ్లి చేసుకొనియుంటే మీరిద్దరు క్రీస్తునందు ఒక్కటగుటకు కలిసి దేవుని యొక్క వాక్యము చదువవలసినవారై యున్నారు.

## ద్వేషములు, కలహము, మరియు మత్సరములు

మూడవకోవకు చెందిన పాపములలో "ద్వేషము," "కలహము," "మత్సరములు," "క్రోధములు," "కక్షలు," "భేదములు," "విమతములు," "అసూయలు," వంటివి చేర్చబడినాయి. *"ద్వేషము," "కలహము," "మత్సరములు" గృహమును నాశనమునకు* అన్వయించవచ్చు.

ఈ పదాల అర్థమేమి? మొదటి పదము "శత్రుత్వము" అనగా దేశముల మధ్య, వ్యక్తుల మధ్య, మరియు ప్రజల మార్గముల మధ్య గల శత్రుత్వమును సూచించును. "కలహముగా"

తర్జుమా చేయబడిన పదము ("విభేదము"; NIV) "అసమ్మతి సాధారణముగా ప్రపంచములోను అలాగే సంఘములోను ద్వేషమువలన వచ్చునది."[1] "అసూయ," లేదా "ఆసక్తి," మరియు "కోపము" నూతన నిబంధనలో మంచి ఉద్దేశముతో ఉపయోగించవచ్చును కాని అవి ఇక్కడ చెడ్డ ఉద్దేశమునకు ఉపయోగించబడినవి. "ఆసక్తి మరియు కోపములనేవి స్వార్థపూరితమైన ఉద్దేశములనుండి జనించి వారి యొక్క అహము లేదా గర్వమును గాయపరచినప్పుడు వారు చెడ్డవారై ఇతరులను గాయపరచుదురు లేదా బాధపెట్టుదురు."[2] "కలహము"గా భాషాంతరము చేయబడిన పదము వేరొక చోట "స్వార్థచింతన" లేదా "స్వార్థము" గా మరియు ప్రాథమికంగా "స్వార్థము మరియు ఆత్మస్తుతిగా" తర్జుమా చేయబడినది. "భేదములు," "విమతములు" అనేవి "మనుష్యులు ఎవరైతే ఒకరితో ఒకరి విభేదించి విడిపోయిన స్థితి మరియు కలహములు పెంపొందు స్థితికి చెందినవి."[3]

పౌలు అటువంటి సమస్యలు గృహములో ఉన్నట్లుగా మాట్లాడుటలేదనుకోండి గాని ఆయన ఏదైతే ఆలోచన మనస్సులో కలిగి దేనిగూర్చి యైతే మాట్లాడుచున్నాడో అది సంఘము, అనగా దేనిలో అయితే, కోపము, మత్సరము, కలహములు, మరియు ముఠా తగాదాలు తరచు ఎక్కడ ఉన్నవో వాటిని గూర్చి పౌలు మాట్లాడుచున్నాడు.

ఇటువంటి పరిస్థితి గృహములో ఉన్నప్పుడు – మరియు గృహములో ఇటువంటి గుణలక్షణాలు చాలా స్పష్టముగా కన్పించినప్పుడు – ఆ గృహము అప్పటికి నాశనమైనదై యుండవచ్చు. మరియు కేవలము ఎముకల గూడుగా ఉండును లేదా అది ముక్కలగుటకు సమీపములో లేదా అంచులలో ఉండును. ఆ గృహములో ఎంతమంది యున్ననూ, భార్యభర్తలు, పిల్లలున్ననూ, లేదా కేవలము భార్యభర్తలు మాత్రమే ఉన్ననూ ఈ మాటలు ఆ గృహము విషయంలో వాస్తవం. వాస్తవానికి, ఈ పాపములను బట్టి చాలా గృహములు తిరిగి ముక్కలగుచున్నాయి. వ్యభిచారము జరుగని గృహము, భార్యభర్తలు ఇరువురు క్రైస్తవులైయున్న గృహములు, చివరికి అనేక సంవత్సరాల పాటు నిలకడగానున్న గృహాలు సహితము ద్వేషము, కలహము, మత్సరము, అసూయ, కోపము, కక్షలచే నాశనమవుచున్నాయి.

గృహములో అటువంటి పాపములు కనుగొనబడినప్పుడు వీటివెనుక దాగియున్న సమస్యలకు ఏదైనా మూలమున్నదా? అవును కలదు! రెండు ప్రాథమిక వైఫల్యాలు మనలను పౌలు గలతీయులకు 5:20లో సూచించిన పాపముల యొద్దకు నడిపించుచున్నాయి: అవి స్వార్థము మరియు సమస్యలు తలెత్తినప్పుడు వాటిని పరిష్కరించుకొనుటలో అసమర్థత.

**స్వార్థము (మత్సరము)**

ఇంట్లోనైనా బయటనైనా, ఒకరు తమ ఇష్టప్రకారము నడుచుకొనుటకు, లేదా తనకు లాభకరమైన విధానములో ఉండుటకు చివరి నిర్ణయము చేసుకొనకుండ, అసమ్మతిని గూర్చి ఆలోచించుట కష్టతరము. గడిచిన సమయంలో ఆత్మ – నిశ్చయత మరియు "ఆత్మ–గౌరవం" గూర్చి చాలా చెప్పబడింది. గృహములో కలహము, ద్వేషము, మరియు కోపము వంటి సమస్యలకు కావలసిన పరిష్కారము క్రైస్తవులు స్వార్థపరులైన మరియు తమకు నచ్చినదే చేయాలని పట్టుబట్టువారై యుండకూడదు (పోల్చు 1 కొరింథీయులకు 13:5), కాని ఇతరులను గూర్చి తమకంటే మేలైన రీతిలో ఆలోచించవలెను (ఫిలిప్పీయులకు 2:3, 4). మరియు వారు తమను తాము ప్రేమించుకునంతగా ఇతరులను ప్రేమించవలెను (మత్తయి

22:39; 7:12 కూడ చూడు).

### సమస్యలను సరియైన రీతిలో పరిష్కరించలేని అసమర్థత

ఏ కుటుంబములోనైనా లేదా ఏ వైవాహిక జీవితములోనైనా సమస్యలనేవి తలెత్తుతుంటాయి. అయినప్పటికి చాలా సార్లు మనము వాటిని వెలుగులోనికి తీసుకురావడానికి బదులు దాచిపెడతాము. ఆ సమస్యలు గాయముల వలే చీముపట్టే కలహములను మరియు భేదములను కలిగించునంత వరకు అలాగే ఉంచుతాము. మనము ఒకరి యెడల ఒకరము జరిగించు పాపముల విషయంలో జాగ్రత వహించుటకు బదులు మనకును మరియు మన కుటుంబములో ఇతరులకును ఆ పాపములను తిరస్కరించుదము.

"మనము న్యాయముగా పోరాడుట" నేర్చుకొనవలెనని ఒకరన్న ఆ మాట నిజమే. మనము మన వ్యక్తిగత సంబంధములకు సంబంధించిన సమస్యలను బైబిల్ పరమైన మరియు క్రైస్తవ విధానములలో పరిష్కరించుకొనుట లేదా వ్యవహరించుటయనేది మరీ వాస్తవమైయున్నది. మనము క్షమించమని అడుగగలిగే వారముగాను అదే విధముగా క్షమించగలిగే వారముగా ఉండవలెను.

వ్యక్తిగత కక్షలు దాచుకొనుట – అనగా క్షమించుటకు తిరస్కరించుట – గృహములో నాశనమును మరియు కలహమును సృష్టించును. గృహములో సభ్యులపై పౌలు యొక్క సలహాపైన: "కోపపడుడి గాని పాపము చేయకుడి; సూర్యుడస్తమించువరకు మీ కోపము నిలిచియుండకూడదు అపవాదికి చోటికివ్వకుడి" (ఎఫెసీయులకు 4:26, 27) అనునది మనమందరికి ఆదర్శనీయమైనది.

### త్రాగుబోతుతనము (మత్తతలు)

మన వాక్యభాగములోని శరీర క్రియలలో నమోదుచేయబడిన చివరి రెండు శరీర కార్యములలో మన నాలుగవ రకమైన పాపము చేర్చబడియుంది. అవే "మత్తతలు" "అల్లరితోకూడిన ఆటపాటలు" *త్రాగుబోతుతనము (లేదా మత్తుపదార్థాలకు బానిసలగుట) అనేది గృహమును నాశనము చేయగలదు* అని చెప్పుట ద్వారా ఈ చెడ్డ గుణలక్షణములను గృహమునకు అన్వయించవచ్చు.

త్రాగుబోతుతనము అంటే ఏమిటో మనందరికి తెలుసు "అల్లరితో" కూడిన ఆటపాటలంటే బిగ్గరగా మరియు బొబ్బలు పెట్టే పార్టీలలో త్రాగుడు లేదా త్రాగుటవలనైన వెర్రి ఆటలు.

"అల్లరితో కూడిన ఆటపాటలు" పరిగణలోనికి తీసుకొని అటువంటి విందులు వినోదాలు "పార్టీలు" గృహమును నాశనము చేయునని చెప్పవచ్చు. వాస్తవానికి భార్యభర్తలలో ఎవరో ఒకరు బాగా త్రాగుడికి ఇష్టపడి "మంచిగా సమయాన్ని" ఆనందించుటవలన కొన్ని గృహాలు నాశనమైయుండవచ్చు. అన్ని రకాల విందులు వినోదాలు గృహమునకు లేదా గృహములోని వారికి ప్రమాదకరమైనవి కాదనుకోండి కాన్ని కొన్ని గృహములను పాడుచేయును. ఏ విందు వినోదమైనప్పటికి అతిగా చేసినట్లయితే అది గృహమును *నాశనమును* చేయునని చెప్పబడి యుండవచ్చును.

*త్రాగుబోతుతనము* అనేది ఎల్లప్పుడు గృహమును–ముక్కలుగా చేసి నాశనము

చేయు సమస్య ఆల్కొహాల్ వంటి పానీయాలను త్రాగుట వలన వచ్చు చెడు ప్రభావాలు కావలసినంతగా గుర్తించబడలేదు. త్రాగబోతుతనమును గూర్చి ఇంటర్ నెట్‌లో లభించు సమాచారమంతా హస్యరూపములో ఉన్నదే. "త్రాగుబోతుతనము వలన వచ్చు చెడును గూర్చి నేను చదివాను, అందుకే నేను దానిని గూర్చి చదువుటయే మానేశాను" అని ఒక హాస్యనటుడన్నాడు. ఏది ఏమైనప్పటికి, *త్రాగుబోతుతనమనేది హాస్యముతో కూడినది, సరదా కాదు!* త్రాగుబోతుతనము అనేది హాస్యాస్పదం కాదు!

ఒక త్రాగుబోతు తండ్రి యొక్క కొడుకు త్రాగుబోతుతనము హాస్యమని అనుకుంటాడా? తన తండ్రి త్రాగి ప్రొద్దునే లేవక సమయానికి ఉద్యోగమునకు వెళ్ళక వెళ్లినా త్రాగి, పనికి వెళ్ళుట వలన తన ఉద్యోగము పోగొట్టుకొను ఫలితముగా ఆ పిల్లవాడు దారిద్ర్యము లేదా పేదరికానికి దగ్గరగా జీవించును. అంతేగాక తన తండ్రి త్రాగినప్పుడు అతడు కొట్టుతూ దూషిస్తుంటాడు. అటువంటివన్నీ చూస్తున్న పిల్లవాడు త్రాగుబోతుతనము సరదగా చేసేది అని నమ్ముతాడా?

త్రాగుబోతు డ్రైవర్ పిల్లవాని మీదనుంచి నడిపి వెళ్ళిపోతే ఆ వారితో పారిపోయిన చిన్నపిల్లవాడి తల్లి త్రాగుబోతుతనము సరద అని అనకుంటుందా? త్రాగియుండుట వలన గర్భముధరించిన అవివాహితులైన యవ్వనస్తురాలికి త్రాగుబోతుతనము ఇంకా వినోదకరమైనదిగా గోచరిస్తుందా? కొంతమంది త్రాగుబోతు పురుషులు "సరదా" కొరకు ఒక స్త్రీని మానభంగము చేసినప్పుడు ఆ త్రాగుబోతు పురుషులు ద్వారా దాడిచేయబడిన స్త్రీ యొక్క పరిస్థితి ఏంటి?

గృహములో భార్య/ లేదా భర్త/ పిల్లలు దూషించబడుటకైన ప్రాధాన కారణం త్రాగుబోతుతనము. అది అబద్ధమాడుటకు, మోసము చేయుటకు, లైంగిక పరమైన తప్పులు చేయుటకు, బాధ్యతలను అంగీకరించుటలో వైఫల్యానికి, మరియు పేదరికానికి, మరియు విడాకులకు దారితీయును.

త్రాగుబోతుతనము సరదా కాదు; అది పాపము. పాతనిబంధన గ్రంథము త్రాగుబోతుతనమునకు వ్యతిరేకముగా హెచ్చరించుచున్నది (సామెతలు 23:29–35), మరియు త్రాగుబోతుతనము పాపమని నూతన నిబంధన స్పష్టముగా చెప్పుచున్నది (రోమీయులకు 13:13, 14; 1 కొరింథీయులకు 5:11–13; 6:9, 10; ఎఫెసీయులకు 5:18). త్రాగుబోతుతనము యొక్క పర్యవసనాలలో కొన్నింటిని బైబిల్ భద్రపరచినది, నోవాహు త్రాగుబోతుతనము తన కుమారుడు శేషించబడినవాడిగా యుండుటకు కారణమైనది; లోతు యొక్క త్రాగుబోతుతనము లోతు తన కుమార్తెలతో సంభోగించి వావివరస తప్పునట్లుగా చేసెను (ఆదికాండము 9:20–27; 19:29–38).

చాలా స్పష్టముగా చూసినట్లయితే, త్రాగుబోతుతనమనేది గృహమును నాశనము చేయునది లేదా కూల్చునది. ఈ సమస్య పట్ల క్రైస్తవుల ప్రతిచర్య లేదా స్పంధన ఏమైయుండవలెను? మొదటిగా క్రైస్తవుడైనవాడు త్రాగుబోతుతనము మానుకొని దానికి దూరముగా ఉండవలెను. చివరికి కొద్దిపాటి ఆల్కహాల్ కూడా ప్రమాదకరమగును. అంతేకాక క్రైస్తవులైనవారు త్రాగుబోతులు కాని వారిని పెండ్లి చేసుకొనవలెను మరియు త్రాగుటవలన వచ్చు చెడ్డ ప్రభావాలను గూర్చి తమ పిల్లలకు బోధించవలెను. త్రాగుబోతుతనము గృహమును ముక్కలు చేసి నాశనము చేయును![4]

## ముగింపు

విజయవంతమైన సంతోషకరమైన గృహము కావాలను కుంటున్నారా? అయితే ఆత్మఫలమును మీ జీవితమునకు జతపరచి శరీర క్రియలనే కలుపు మొక్కలను పెరికి వేయండి! ఇంకా ఖచ్చితముగా గృహమును కూల్చునవి లేదా నాశనము చేయువాటిని తొలగించుటను గుర్తించుకొనండి:

- లైంగిక సంబంధమైన పాపము మీ గృహమును నాశనం చేయును.
- మత (విశ్వాస) సంబంధమైన వివాదాలు మీ గృహమును నాశనము చేయును.
- ద్వేషము, కలహము, మత్సరము మీ గృహమును నాశనం చేయును.
- త్రాగుబోతుతనము మరియు యితర దురలవాటులు గృహమును నాశనము చేయును.

మన గృహములలో మనము సంతోషమైన ఆరోగ్యకరమైన, విజయవంతమైన, జీవితములను సాగించునట్లుగా కావలసినంత మేలైనరీతిలో మన గృహములను చేసుకొనుటకు మనమందరము నిశ్చయించుకుందాము. అటువంటి జీవితాన్ని బట్టి దేవుడు సంతోషించును మరియు మన గృహములను బట్టి ఆయన మహిమపరచబడును.

---

సూచనలు

[1]ఈ వాక్యభాగములోని నిర్వచనము James Montgomery Boice నుండి తీసుకొనబడింది "Galatians," in *The Expositor's Bible Commentary,* vol. 10, *Romans-Galatians* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1976), 496. [2]Ibid. [3]Ibid. [4]అయితే అప్పటికే దురలవాటులకు బానిసలైనవారి పరిస్థితి ఏంటి? వారు తమ సమస్యలను అధిగమించకుండునట్లు మనము వారికి సహాయము చేయుటకు ప్రయత్నించవలెను. త్రాగుబోతుతనము పాపము, పాపము మాత్రమే కాదు – అవశ్యముగా ఒక చెడ్డదైన పాపమేకాక అన్ని పాపములకంటే చెడ్డది (కేవలము దాని పర్యవసనాల విధానములో తప్ప). మనకు తెలిసిన అటువంటి ఆల్కహాల్‌కి బానిసలైనవారికి మనము చేయగలిగిన మేలును చేయవలెను.